



# మనం

చిత్తూరు । తిరుపతి

గురువారం 5 మార్చి 2026

4 పేజీలు





# భూ సమస్యలకు వేగవంతమైన పరిష్కారం

▪ రెవెన్యూ అధికారులకు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు




చిత్తూరు, మార్చి 04 భూ సంబంధిత అంశాలను మరింత బాధ్యతతో, నాణ్యతగా, నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రెవెన్యూ సమీక్ష సమావేశంలో ఆయన స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. రెవెన్యూ సదస్సులు, ప్రజా వినతి పరిష్కార వ్యవస్థ ద్వారా అందిన భూ సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. భూ హక్కు పత్రాలు, పేరుమార్పులు, సర్వే నంబర్ విభజనలు, నిషేధిత భూముల అంశాలు వంటి పెండింగ్ విషయాలను వెంటనే పూర్తిచేయాలని సూచించారు. రీ సర్వే పూర్తైన గ్రామాల్లో భూ రికార్డుల నమోదు ప్రక్రియను గడువులోగా ముగించాలని తెలిపారు. ప్రతి దరఖాస్తును సమయపాలనతో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అందుతున్న సేవలపై సానుకూల భావన పెరిగేలా అధికారులు కృషి చేయాలన్నారు.

భూ వివాదాలకు సంబంధించిన న్యాయస్థాన కేసుల్లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సమయానికి ప్రత్యుత్తర పత్రాలు దాఖలు చేయాలని సూచించారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న భూ హక్కుల కేసులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలోనే సమస్యలు పరిష్కారమయ్యేలా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, వాటి ఉద్దేశ్యం నెరవేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజా వినతులపై సామాజిక పరిశీలన నిర్వహించాలని కూడా సూచించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఏ రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్ కుమార్, సహాయ కలెక్టర్ నరేంద్ర పాడిల్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు హాజరయ్యారు.



## మహిళల సాధికారత కోసం అన్ని లైన్ విభాగాల సమన్వయంతో కార్యక్రమాలు

▪ మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి వెంకటేశ్వరి

చిత్తూరు,మార్చి 04 మహిళల సాధికారత కోసం అన్ని లైన్ విభాగాల సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలి. అని మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ వెంకటేశ్వరి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కొంగారెడ్డిపల్లి లోని ఐసిడీఎస్ కార్యాలయం లో జరిగిన సమావేశం లో జిల్లా అధికారిణి వెంకటేశ్వరి ఆధ్వర్యంలోమిషన్ శక్తి – సంకల్ప హబ్ 20 రోజుల కార్యక్రమం & అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్ల అమలులో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ హరీష్ మరియు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గుణశేఖర్ మాట్లాడుతూ ఇవాళ సమాజం లో మహిళా సాధికారిత మరియు అవకాశాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, పెన్షన్ మరియు ఇన్సూరెన్స్ పతకాల అమలు ఉపయోగాలు లాంటి విషయాలు తెలిపారు ఈ కార్యక్రమం లో వన్ స్టాప్ అడ్మిన్ మరియు సిబ్బంది మరియు స్థానిక సీడీపీఓ శ్యాం సుగుణ మరియు సూపర్ వైజర్స్ పాల్గొన్నారు




▪ "చలో విజయవాడ"లో మంత్రి పార్థసారథి స్పష్టీకరణ

## జర్నలిస్టుల సంక్షేమానికి

# ప్రభుత్వం కట్టుబడి ఉంది




విజయవాడ, మార్చి 04 :జర్నలిస్టుల పట్ల తమ ప్రభుత్వానికి సానుకూలతే ఉందని.. వివిధ సందర్భాల్లో జిల్లాల్లో జర్నలిస్టు సంఘాల నాయకులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలను చర్చిస్తుంటామని.. ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తుంటామని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కె పార్థసారథి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఏపీబీజేఏ) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన "చలో విజయవాడ" కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచీ చాలా పెద్ద సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు మహాత్మాగాంధీ రోడ్డు రాఘవయ్య పార్క్ సెంటర్ నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు భారీ ర్యాలీ జరిగింది. అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో "ఫెడరేషన్" రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వెంకట్రావు అధ్యక్షతన సభ జరిగింది. రాష్ట్ర నాయకులు తెలిపిన ఆయా సమస్యలపై మంత్రి స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి యధాశక్తి కృషి చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టుల ముఖ్య సమస్యలన్నింటినీ సీఎంతో చర్చించి పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. "జర్నలిస్టులను విస్మరించం.. నిర్లక్ష్యం చేయం" అని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకంలో అంతరం లేకుండా నిరవధికంగా కొనసాగేలా చూస్తానన్నారు. ఏడాదికి రెండుసార్లైనా జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాలన్న విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ ఐఎంఏ, పెద్ద ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చించి జర్నలిస్టులకు లబ్ధి కలిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమ నిధిని పెంచి ఫలాలు అందేలా.. కార్యాచరణ ఆలోచిస్తామని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఈ పథకానికి తాను వ్యక్తిగతంగా ఐదు లక్షల రూపాయలు అందజేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇళ్లు.. ఇంటి స్థలాల అభ్యర్థనను ప్రస్తావిస్తూ ఈ వరకే ఉన్న పథకంలో జర్నలిస్టుల్ని కలిపే విషయం సానుకూలంగా పరిశీలిస్తామన్నారు. జర్నలిస్టులపై దాడుల్ని ఖండించి తీరతామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో ఉచితంగా అసెంబ్లీలో ప్రతిపక్షం లేకున్నా.. మీడియాలో వస్తున్న వివిధ సమస్యలను ప్రభుత్వం చర్చిస్తుంటుందని మంత్రి తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబ్ లలో తరచూ ఫేక్ న్యూస్ వస్తున్నందున మిగతా జర్నలిస్టుల మీద కూడా కొంత విముఖత లేకపోలేదన్నారు. అబద్దాల.. తప్పుడు వార్తల విషయంలో ఉపేక్షించబోమని స్పష్టంచేశారు. దేశంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాల కంటే ప్రజల సంక్షేమానికి ఎక్కువ మొత్తంలో కేటాయిస్తోంది ఆంధ్రప్రదేశేనని ఆయన చెప్పారు. "ఫెడరేషన్" ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ "సేవ్ జర్నలిజం.. ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్" అని జర్నలిస్టుల జాతీయ సంఘం పేర్కొన్న అంశాన్ని తొలుత ప్రస్తావించారు. తమ సంఘంలో 7 వేల మందికి పైగా సభ్యులున్నారంటూ వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివరించారు. జర్నలిజం వృత్తి పెద్ద ప్రమాదంలో పడింది. జర్నలిస్టులకున్న కొద్దిపాటి చట్టాలను కూడా కేంద్రం రద్దు చేసింది. మాకు ఏ సదుపాయాలున్నాయో తెలియదు. జర్నలిస్టుల పరిస్థితులు అన్నింటినీ అధ్యయనం చేసేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది అని ఆంజనేయులు పేర్కొన్నారు. కొన్ని వార్తలు విషయంలో అప్పుడప్పుడు రాజకీయ నాయకులు మరికొన్ని సంఘ వ్యతిరేక శక్తుల నుండి దాడులు ఎదుర్కొన్న సందర్భాలు గతంలో ఉంటే ఇప్పుడు అధికారుల నుండే జర్నలిస్టులపై దాడులు జరుగుతున్నాయి. కేసులు పెడుతున్నారు. నోటీసులు ఇస్తున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలకు రూ. 3 వేల చొప్పున మూడు సంవత్సరాల పాటు పరిహారం అందించే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కనీసం ఒక్క వృద్ధాశ్రమాన్ని జర్నలిస్టుల కోసం కేటాయించాలని ఆంజనేయులు అభ్యర్థించారు.

దేశంలో 18 రాష్ట్రాల్లో పెన్షన్ ఇస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం వెయ్యి.. 1200 మించి రిటైర్డ్ జర్నలిస్ట్స్ ఉండరు. నెలకు కొంత మొత్తం పెన్షన్ గా ఇస్తే అదో సామాజిక భద్రతగా ఉంటుంది. మన రాష్ట్రంలో కూడా పెన్షన్ అమలు చేయాలని కోరుతున్నామని వెంకటరావు తన అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు. చాలాకాలంగా జర్నలిస్టుల సమస్యలు పెండింగ్ లో ఉన్నాయి. అందరి సమస్యలూ జర్నలిస్టులు వెలికితెస్తారు... మరి వారి సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదు అని ఆవేదన వ్యక్తంచేశారు. జర్నలిస్టుల పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. వాటి పరిష్కారం కోసం పలుమార్లు మంత్రికి, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చాం. ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయని పేర్కొన్నారు. తొలుత "ఫెడరేషన్" ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం.బి.నాథన్ స్వాగతం పలుకుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రధానంగా 14 సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కలిమిశ్రీ నాయకులను వేదికపైకి ఆహ్వానించారు. "ఫెడరేషన్", ఏపీ బీజేఏ, ఎన్ఏజే నాయకులు కొండయ్య, అమరయ్య, ఎం. శ్రీనివాసరావు, మంజరి, శాంతిశ్రీ, శీనుబాబు.. ఇంకా ఆ సంఘాల జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు వేదికను అలంకరించారు. మంత్రికి ఆయా సమస్యలను వివరిస్తూ ఆ సంఘాల రాష్ట్ర నాయకులు వినతిపత్రం అందించారు. తొలుత "కళారత్న" నాట్యగురు భాగవతుల సౌమ్య శిష్యులు ప్రదర్శించిన



## సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం

పలమనేరు,మార్చి 04 :నియోజకవర్గ పరిధి, గంగవరం పంచాయతీ కేంద్రంలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన అప్పటి విశ్రాంత ఉపాధ్యాయులు రామిరెడ్డి,హేమావతి,లలిత లను పూర్వపు విద్యార్థులు బుధవారం అత్యంత ఘనంగా సన్మానించారు. 30సంవత్సరాల మునుపు గంగవరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి, ప్రస్తుతం విశ్రాంత ఉపాధ్యాయులుగా ఉన్న గురువులను గుర్తుపెట్టుకొని పూర్వపు విద్యార్థులు ఎమ్.సి.రవి మరియు ఆయన కుటుంబ సభ్యులు మరియు గంగవరం మాజీ సర్పంచ్ మురళి,జేసీబీ మణి,శంకర్ బాబు మరియు గంగవరం గ్రామస్థులు దుశ్శాలువ కప్పి,పూలమాలలు వేసి అత్యంత ఘనంగా సన్మానించి,అప్పటి స్మృతులను గుర్తు చేసుకొన్నారు.ఇందులో గంగవరం ఎంఇఓలు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయులు ఉన్నారు.



## బంగారు రజత పథకాల సాధించిన విద్యార్థులు

బంగారూపాళ్యం, మార్చి 04 :యంగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్ అకాడమీ ( విజయవాడ) ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయస్థాయి చిత్రలేఖన పోటీలలో బంగారుపాళ్యం సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు బంగారు, రజక పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ బిందు చాకో బంగారు పతకం సాధించిన దక్షిణ్య (5 వ తరగతి) రజక పథకం సాధించిన ప్రద్యుతి (2 వ తరగతి) లకు పథకాలను, ప్రశంస పత్రాన్ని అందించి అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉంటారని, ఇందుకు ఉపాధ్యాయులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో క్లర్క్ ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారత కోసం

# అన్ని లైన్ విభాగాల సమన్వయంతో కార్యక్రమాలు





▪ మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి వెంకటేశ్వరి గారు చెప్పడం జరిగింది

చిత్తూరు, మార్చి 4:మహిళల సాధికారత కోసం అన్ని లైన్ విభాగాల సమన్వయంతో కార్యక్రమాలు చేపట్టాలి. అని మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ వెంకటేశ్వరి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కొంగారెడ్డి పల్లి లోని iCDS కార్యాలయం లో జరిగిన సమావేశం లో జిల్లా అధికారిణి వెంకటేశ్వరి గారి ఆధ్వర్యంలోమిషన్ శక్తి – సంకల్ప హబ్ 20 రోజుల కార్యక్రమం & అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాట్ల అమలులో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ హరీష్ గారు మరియు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గుణశేఖర్ గారు మాట్లాడుతూ ఇవాళ సమాజం లో మహిళా సాధికారిత మరియు అవకాశాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, పెన్షన్ మరియు ఇన్సూరెన్స్ పతకాల అమలు ఉపయోగాలు లాంటి విషయాలు తెలిపారు ఈ కార్యక్రమం లో వన్ స్టాప్ అడ్మిన్ మరియు సిబ్బంది మరియు స్థానిక సీడీపీఓ శ్యాం సుగుణ మరియు సూపర్ వైజర్స్ పాల్గొన్నారు



## సీతారామలక్ష్మణులకు స్వర్ణ కిరీటాలు

ఒంటిమిట్ట: వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో బుధవారం సీతారామలక్ష్మణుల ఉత్సవ విగ్రహాలకు పారిశ్రామికవేత్త పుట్టంరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఆయన సతీమణి లక్ష్మీదేవి రూ.2.85 కోట్ల విలువైన 2.241 కిలోల స్వర్ణ కిరీటాలను సమర్పించారు. దాతలకు ఆలయ అధికారులు లాంఛనాలతో స్వాగతం పలికి, స్వర్ణ కిరీటాలతో ఆలయ ప్రదక్షణ చేయించి, గర్భాలయంలోని మూల విరాట్ చెంత కిరీటాలను ఉంచి ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం వారు తీసుకొచ్చిన స్వర్ణ కిరీటాలను ఆలయ ఇన్ చార్జి డిప్యూటీ ఈవో ఎ.శివప్రసాద్ కు అందజేశారు.

# చంద్రగిరిలో రహదారులు అభివృద్ధికి నిధులు మంజూరు

- ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధికి రూ.10 కోట్లు
- ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో రహదారులకు మహర్దశ.





రామచంద్రపురం: చంద్రగిరి నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం భారీగా నిధుల మంజూరు చేసింది. నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ( పాతికేళ్లగా ) అభివృద్ధికి నోచుకోక గుంతల మయమైన ఆర్ అండ్ బి రహదారుల అభివృద్ధికి ఎమ్మెల్యే పులివర్తి నాని గ్రామాల పర్యటన సందర్భంగా గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు సానుకూలంగా స్పందించి 8 ఆర్ అండ్ బి రహదారులకు సుమారు 10 కోట్ల రూపాయలు మంజూరు ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో చంద్రగిరి నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి రహదారులకు నూతన శోభ సంతరించుకోబోతున్నది. రహదారుల అభివృద్ధితోనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి, రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గుతాయని మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్రంలోని రహదారుల ఆధునీకరణ, అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నారని ఆయన తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పులివర్తి నాని కృషితో సుమారు 10కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులకు మహర్దశ కలిగిందన్నారు . రహదారులే కాకుండా ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిని పరుగులెత్తిస్తున్నట్లు ఆయన తెలిపారు. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం:-(1) తిరుపతి- తిరుచానూరు రహదారి నుండి చల్లవారిపల్లి (తనపల్లి వెంకటరామపురం మార్గంగా) కి.మీ. 0/292 నుండి 0/417 వరకు అభివృద్ధి పనులకు రూ.40 లక్షలు. (2) పుదిపట్ల- రంగంపేట వద్ద కి.మీ. 28/40 నుండి 28/60 మరియు 31/40 నుండి 31/70 వరకు రైడింగ్ సర్ఫేస్ మెరుగుదల పనులకు రూ 80 లక్షలు. (3) ఎన్.హెచ్. 205 కి.మీ. 1/8 నుండి 4/8 వరకు రైల్వే ఫీడర్ రోడ్ (రెడ్డివారిపల్లి, నాగయ్యగారి పల్లి మార్గంగా) అభివృద్ధి పనులు మరియు చంద్రగిరి రైల్వే ఫీడర్ రోడ్ కి.మీ. 3/530 నుండి 410 వరకు అభివృద్ధి పనులకు రూ 40.00 లక్షలు. (4) చంద్రగిరి నుండి అనుపల్లి రహదారి (బొప్పరాజుపల్లి, గంగుడుపల్లి మార్గంగా) కి.మీ. 1/8 నుండి 1/10 వరకు రైడింగ్ సర్ఫేస్ మెరుగుదల పనులకు రూ 33.00 లక్షలు.(5) డి.పి రోడ్ నుండి డి.ఎన్ రోడ్ వరకు ( వయా కృష్ణాపురం ) కిమీ 8/2-4 మధ్య రహదారి రైడింగ్ సర్ఫేస్ మెరుగుదల పనులకు రూ.20.00 లక్షలు. (6) మొండికల్వ అప్రోచ్ రోడ్లు కిమీ 0/6 నుండి 2/7 వరకు రహదారి మెరుగుదల పనులు-రూ.40.00 లక్షలు. (7) నరసిగాపురం లింక్ రోడ్ (సిటిఎండి-032)లో కిమీ 0/0 నుండి 1/6 వరకు రహదారి రైడింగ్ సర్ఫేస్ మెరుగుదల పనులు.(ఆ) నరసిగాపురం గ్రామ రోడ్ (సిటిఎండి-031)లో కిమీ 0/0 నుండి 11842 వరకు రహదారి రైడింగ్ సర్ఫేస్ మెరుగుదల పనులకు రూ.250.00 లక్షలు. (8) తోండవాడ - రామాపురం రోడ్లో కిమీ 5/0 నుండి 7/0 మరియు 8/5 నుండి 10/3 వరకు రహదారి రైడింగ్ మెరుగుదల పనులకు రూ.250.00 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజానాయక్ తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి ఈ పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వ పాలకులకు ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) కి నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఎస్ వి వైద్య కళాశాల బహుళ క్రమశిక్షణ పరిశోధన యూనిట్ కు అవార్డ్స



తిరుపతి, మార్చి 04,మనం న్యూస్:డాక్టర్ ఎన్.టి.ఆర్. ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి చంద్రశేఖర్, ఆధ్వర్యంలో, ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు కు బహుళ పరిశోధన క్రమశిక్షణ యూనిట్ నోడల్ అధికారి డాక్టర్ ఏ ఎస్ కిరీటి, మరియు ఎస్ వి వైద్య కళాశాల ప్రజా సంబంధాల అధికారి వీర కిరణ్ కు బహుళ క్రమశిక్షణ పరిశోధన యూనిట్ కొరకు నిరంతరం కృషి చేసిన వారికి డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, ఈ పరిశోధనల కోసం నిరంతరం కృషిచేసిన, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాల యొక్క బహుళ క్రమశిక్షణా పరిశోధన యూనిట్ కు జాతీయ మరియు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య విశ్వవిద్యాలయం బహుమతుల అందజేశారు.జాతీయ ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయి పరిశోధన అవార్డులలో మొదటి స్థానాన్ని పొందడం ద్వారా పరిశోధన రంగంలో మీ అత్యుత్తమ అంకితభావం, నాయకత్వం మరియు అమూల్యమైన సహకారాన్ని గుర్తించి, ఈ మెమెంటో, మరియు సర్టిఫికెట్ ను ఎస్ వి వైద్య కళాశాల అధ్యక్షులు డాక్టర్ జి.రవి ప్రభు, డాక్టర్ కిరీటి, నోడల్ అధికారి మరియు ప్రజా సంబంధాల అధికారి వీర కిరణ్ కు గర్వంగా అందజేస్తున్నాము. అని విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య శాస్త్రాల విశ్వవిద్యాలయం మానవ ఆరోగ్య మెరుగుదల కోసం ఆవిష్కరణల పట్ల మీ అంకితభావాన్ని కనబరిచినందుకు ఈ సత్కారమని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి చంద్రశేఖర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్టర్ డాక్టర్ సాయి సుధీర్, ఆరోగ్య విశ్వవిద్యాలయం సిబ్బంది తదుతరులు పాల్గొన్నారు.

### శ్రీమతి సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో

# ఎంట్రప్రెన్యూర్ షిప్ అవేర్నెస్ ప్రోగ్రామ్ విజయవంతం






(చిత్తూరు,మార్చ్4,మనం న్యూస్): సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో ఎంట్రప్రెన్యూర్ షిప్ అవేర్నెస్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (MSME), భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో MSME DFO వీరయ్య , కళాశాల ప్రిన్సిపాల్ డా కె.మనోహర్ , NSDC డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ వి. గాంధీ రెడ్డి , కామర్స్ విభాగం ఇన్ చార్జ్ డా.టి. వినీలా , ఫ్యాకల్టీ సభ్యులు డా. జే. రమాదేవి గారు, అన్నమయ్య జిల్లా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆర్. లక్ష్మిపతి మరియు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థినుల సమక్షంలో విశాఖపట్నం నుండి వచ్చిన MSME అడిషనల్ డైరెక్టర్ వీరయ్య గారు ఎంట్రప్రెన్యూర్ షిప్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు:ఎంట్రప్రెన్యూర్ అంటే ఏమిటి?కొత్త వ్యాపార ఆలోచనలు ఎలా రూపొందించాలి?వ్యాపారంలో ఉన్న అవకాశాలు ఏమిటి?ప్రభుత్వ పథకాలు మరియు ఆర్థిక సహాయాల వివరాలు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడింది.ఈ కార్యక్రమం విద్యార్థినుల్లో స్వయం ఉపాధి పట్ల ఆసక్తిని పెంపొందించడమే కాకుండా, భవిష్యత్తులో స్వతంత్రంగా వ్యాపారాలు ప్రారంభించేందుకు ప్రేరణనిచ్చింది.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

(మొదటి పేజీ తరువాయి)

నృత్యాలు ఆహూతుల్ని విశేషంగా అలరించాయి. సౌమ్యను మంత్రి ద్వారా సన్మానించారు. నర్తకీమణులకు సర్టిఫికెట్లు అందించారు. ప్రజానాట్యమండలి గాయకులు అనిల్, కవి, అప్పన్న పాడిన అభ్యుదయ గీతాలు అలరించాయి.

**అద్భుత ప్రదర్శన**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నుండి పెద్ద సంఖ్యలో "ఛలో విజయవాడ" కార్యక్రమానికి విచ్చేశారు. కొన్ని జిల్లాల నుండి వేకువజామునే నగరానికి చేరుకున్నారు. బస్సులు, రైళ్లు, కార్లు తదితర మార్గాల ద్వారా ర్యాలీకి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. 11 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని నిర్వాహకులు ప్రకటించినా పది గంటలకే చేరుకోనారంభించారు.11:30 గంటల వరకు ఆయా జిల్లాల నుండి జర్నలిస్టులు వస్తూనే ఉన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.. పెన్షన్ సదుపాయం కల్పించాలి.. మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి.. జర్నలిస్టులకు వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలి.. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి తదితర నినాదాలతో మహాత్మా గాంధీ రోడ్డు మారుమోగింది. పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినప్పటికీ రద్దీని అదుపుచేయడానికి.. ట్రాఫిక్ ను



క్లియర్ చేయడానికి అనివార్యంగా రోప్ పార్టీని ఏర్పాటు చేయాల్సొచ్చింది. ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ర్యాలీ చేయడం ఇటీవల కాలంలో ఇదే పేర్కొనదగినది. ర్యాలీకి సిఐటియు రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి తదితరులు మద్దతు పలికారు. ఫెడరేషన్ రాష్ట్ర నాయకులతోపాటు ఆయా జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు.. కార్యవర్గాలు.. ఇతర సభ్యులు.. మహిళలు సహా పెద్ద సంఖ్యలో పాల్గొనడం నగర ప్రజానీకాన్ని అబ్బురపరిచింది.



## ఎం. బండపల్లిలో ఫ్యామిలీ డాక్టర్ పోగ్రాం 104 డాక్టర్ వినయ్ కుమార్

పూతలపట్టు మార్చి 4 మనం న్యూస్:పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి ఎం బండ పల్లెలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం 104 డాక్టర్ వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిందికమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు రక్తపోటు మధుమేహ జబ్బులు గల వారికి ఇక్కడే టెస్ట్ సేసి వారికి నెలకు సరిపడ మందులు ఇవ్వడం జరిగింది చిన్న చిన్న జబ్బులకు చికిత్స సేశారు ప్రజలకు ఈ సౌకర్యం ను అందురు వీనియోగించుకోవాలని తెలిపారు ప్రజలకు ఆరోగ్య సలహాలు సూచనలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఎం ఎల్ హెచ్ పిసుస్మిత ఆరోగ్య కార్యకర్త ప్రమీల ఆశలు నిత్య రెడ్డెమ్మ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో ఉన్నప్పుడేఉన్నత శిఖరాలను చేరుకోగలం!

- విద్య పట్ల ఆసక్తి కలిగి ఉండాలి!: సీఐ గోపి





పూతలపట్టు మార్చి 4 మనం న్యూస్: క్రమశిక్షణతో ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకోగలమని పూతలపట్టు సీఐ గోపి విద్యార్థినులకు సూచించారు లారా దిశ, ప్యూప దిశ , కౌమార దిశ ఇది అధిగమిచ్చిన నాడే ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చునని సీఐ గోపి తెలియజేశారు ఉన్నత శిఖరాలు చేరుకోవాలంటే చెడుఅలవాట్లను పక్కనపెట్టి సక్రమంగా చదువుకుని కనీ పెంచిన తల్లిదండ్రులకు మీగ్రామానికి చదువుకున్న స్కూల్లకి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నట్లు అని తెలిపారుబుధవారంపోలవరం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో పూతలపట్టు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. నిరంతరము విద్య పట్ల ఆసక్తి కలిగి ఉండాలన్నారు. క్రమశిక్షణతో ఉన్నప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని వ్యాఖ్యానించారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు పట్ల అవగాహన కల్పించారు పరీక్షలకు ఎలా సిద్ధం కావాలో అని ముఖ్యమైన సూచనలు చేశారు పాఠశాల మొదటి మూడు ర్యాంకర్లకు ప్రోత్సాహకాలు ప్రకటించారు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని తల్లిదండ్రుల్లో మార్పును తీసుకొని రావాలని విద్యార్థులకు తెలియజేశారు ప్రకృతిని పరిశీలిస్తే మనకు చాలా విషయాలు తెలుస్తాయని తెలియజేశారు అనంతరము ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఐని సన్మానించారు

## వినాయకస్వామిని దర్శించుకున్న తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పూతలపట్టు కాణిపాకం మార్చి 4 మనం న్యూస్: స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని బుధవారం తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈవో రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపరెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తవణంపల్లి ఎస్సై నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్ఫర్డ్ ఎక్స్పో మరియు ఫుడ్ ఫెస్ట్



శ్రీకాళహస్తి, మార్చి04,మనం న్యూస్: ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్ కరెస్పాండంట్ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆక్స్ఫర్డ్ ఎక్స్పో మరియు ఫుడ్ ఫెస్ట్" కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులు, కళాత్మక ప్రదర్శనలు మరియు సృజనాత్మక ఆవిష్కరణల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. పిల్లలు తయారు చేసిన వినూత్న ప్రాజెక్టులు, శాస్త్రీయ నమూనాలు, సామాజిక అంశాలపై రూపొందించిన ప్రదర్శనలు తల్లిదండ్రులను మరియు సందర్శకులను ఆకట్టుకున్నాయి. అలాగే ఫుడ్ ఫెస్ట్ లో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని రుచికరమైన వంటకాలను ఆస్వాదించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ శ్రీ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు మరియు వారి ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థుల కృషిని అభినందించి, తల్లిదండ్రుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల సమిష్టి కృషితో విజయవంతం చేశారు.



## వినాయకస్వామి దేవస్థానం నిత్య అన్నదానమునకు రూ. 1,00,000/- దాతవేణుగోపాల్ రెడ్డి విరాళం

పూతలపట్టు కానిపాకం మార్చి 4 మనం న్యూస్:శ్రీ స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి నిత్య అన్నదాన పథకానికి బుధవారంబెంగళూరు చెందిన వేణుగోపాల్ రెడ్డి లక్ష రూపాయలు స్వామివారికి ఇచ్చారు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, తదితరులు ఉన్నారు.

## దుర్గం కొండలో హోలీ వేడుకలు



సోమల మార్చి 4 మనం న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన దుర్గం కొండలో వెలసిన గార్గేయ మునీశ్వరుని చెంత మండలంలోని మార్వాడి కుటుంబాలన్నీ బుధవారం హోలీ వేడుకలు చేసుకున్నారు. కొండపైకి చేరుకున్న వారందరూ మొదట గార్గేయ మునీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి కోనేటి వరకు రంగులు చల్లుకుంటూ ఒకరికి ఒకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం అక్కడే విందు భోజనాలు తిని తిరుగు ప్రయాణమయ్యారు. వీరి అన్యోన్యత గ్రామస్తులకు కనువిందు చేసింది.

## నోబెల్ స్కూల్ నందు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



శాంతిపురం మండలం మార్చి 4 మనం న్యూస్: అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి అన్నారు. తుమ్మిసి రోడ్డుకు నందుగల నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలు ( ఫైర్ సేఫ్టీ) అనే అంశం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సురేష్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సాధారణంగా ప్రజల నిర్లక్ష్యంతో జరుగుతాయని అన్నారు. కుప్పం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నేతాజీ మాట్లాడుతూ విద్యుత్ పరికరాల భద్రత, గ్యాస్ స్టవ్ ప్రమాదాల గురించి, పెట్రోల్ డీజిల్ తదితర మండే పదార్థాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి ఇంట్లో మంటలను ఆర్పే ఫైర్ ఎక్స్టింగ్విషర్ ను ఏర్పాటు చేసుకోవాలని అగ్నిప్రమాదం జరిగిన వెంటనే 101 నెంబర్ కి ఫోన్ చేయాలని తెలిపారు.ఫైర్ ఆఫీసర్,ఫైర్ మాన్ తో కలిసి గ్యాస్ లీక్ అయి మంటలు ఏర్పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రయోగాత్మకంగా విద్యార్థులకు చూపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల పిన్సిపాల్ నాగలక్ష్మి ప్రాథమిక ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ మహా మండలేశ్వరస్వామి వారి క్షేత్ర శంకుస్థాపన



రామచంద్రాపురం: రామచంద్రపురం మండలం రాయలచెరువు గ్రామానికి సమీపంలో ఉన్న ఛాయాపురం లో శ్రీ శనైశ్వర క్షేత్రం ఆవరణలో నూతనంగా నిర్మించనున్న శ్రీ మహా మండలేశ్వర స్వామి వారి క్షేత్ర శంకుస్థాపన కార్యక్రమాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా శనైశ్చర క్షేత్ర ధర్మాధికారి ఉంగరాల సుబ్రమణ్య శర్మ దేవత గురు దేవతా ప్రార్ధన, గణపతి పూజ, పుణ్యాహవాచనం , నాంది, శ్రాద్ధం నిర్వహించారు. బలిదానం, శివ పూజ చేసారు. అనంతరం శిలాన్యాసం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు.. స్వస్తి వచనం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి పాల్గొన్నారు. శ్రీ మహా మండలేశ్వర క్షేత్రం ఏడు మహాశక్తుల సమన్వయ క్షేత్రంగా ఏర్పడనున్నట్లు ఉంగరాల సుబ్రమణ్య శాస్త్రి వివరించారు.

## జోరుగా అక్రమ మట్టి అక్రమ త్రవ్వకాలు

- ప్రభుత్వ వ్యవసాయ భూమిలోనే జెసిబీ యంత్రంతో ట్రాక్టర్ల ద్వారా అక్రమ మట్టి రవాణా
- పట్టించుకోని అధికారులు



(గంగాధర నెల్లూరు,మార్చ్4 మనం న్యూస్): గంగాధర నెల్లూరు మండలం లో అక్రమ మట్టి రవాణా త్రవ్వకాలు జోరుగా జరుగుతున్న అటువైపు అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదు. మండలంలోని వేపంజేరి బంగారెడ్డిపల్లి మధ్యలో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రానికి దాదాపు 400 ఎకరాల ప్రభుత్వ భూమి కలదు. సదరు భూమిలో గత కొద్దిరోజులుగా అక్రమంగా మట్టి త్రవ్వకాలు జోరుగా జరుగుతున్నాయి. బుధవారం నాడు పట్టపగలు జెసిపి యంత్రంతో ట్రాక్టర్లలో అక్రమ మట్టి త్రవ్వకాలు జరుగుతున్నాయి. రోడ్డుకి కూత వేటు దూరంలోనే జరుగుతున్న పలుమార్లు అదే దారిలో తిరుగుతున్న వ్యవసాయ అధికారులు కానీ, రెవెన్యూ అధికారులు గానీ ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రానికి సంబంధించిన సదరు భూమిపై ఎన్నో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతుండగా, దాదాపు 400 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఎటువంటి వ్యవసాయ ఆధారిత పనులు చేయకపోగా, ఉన్న భూమిని కూడా కాపాడలేక పోతున్నారు. వ్యవసాయ క్షేత్రానికి సంబంధించిన కొందరు కొంత డబ్బుకు అమ్ముడుపోయి మట్టి అక్రమార్కుల చేతిలో కీలుబొమ్మగా మారారు. ఇంత జరుగుతున్నా మండల రెవెన్యూ అధికారులకు సమాచారం అందిన ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పై సర్వత్ర తీవ్ర విమర్శలు వస్తున్నాయి. రెవెన్యూ అధికారులు పట్టపగలు జరుగుతున్న త్రవ్వకాలను అడ్డుకపోవడంపై జిల్లా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## గంగవరం మండలంలో రోడ్డు ప్రమాదం

- ఘటన పై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు



చిత్తూరు:పలమనేరు నియోజకవర్గం,గంగవరం మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఘటన పై చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దు మంది అక్కడికక్కడే మృత్యువాత పడటం తనను తీవ్ర మనో వేదనకు గురిచేసిందన్నారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారికి అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సిపిఐ- మించల శివకుమార్ పిలుపు



శ్రీకాళహస్తి రూరల్, మార్చి 03,మనం న్యూస్: తిరుపతి నగరంలో ఏప్రిల్ లో జరిగే అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు ముళ్ళపూడి ఎస్టి కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో గడపగడపకు కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది ముఖ్య అతిథులుగా సిపిఐ నాయకులు మించల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు ఎఐటియుసి నాయకత్వం లో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలలో అత్యంత ప్రధానమైన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్ణయించి 2025 నవంబర్ 21 నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు దీనివలన పారిశ్రామిక వివాదాల చట్టం ఫ్యాక్టరీస్ యాక్టు కార్మిక నష్టపరిహార చట్టం వంటి ముఖ్యమైన చట్టాలు రద్దు చేయబడతాయి అన్నారు కార్మిక సంఘాలు పెట్టుకోవాలన్నా తమ కోర్కెల కోసం సమ్మెలు చేయాలన్నా అవకాశం లేని విధంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడలను రూపొందించిదని ఆవేదన వ్యక్తం చేశారు ఏప్రిల్ నుండి అమల్లోకి వచ్చే నాలుగు కార్మిక కోడ్ లు రూపొందించారని నాలుగు 4 కోడ్ లను రద్దు చేయాలని అప్పటివరకు పార్టీ ప్రజా సంఘాలు ఆందోళనలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు తిరుపతిలో జరిగే మహాసభలకు అన్ని కార్మిక వర్గాలు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బత్తెమ్మ సీనయ్య లక్ష్మమ్మ అంకమ్మ కాంతమ్మ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళహస్తిలో ఉచిత మెడికల్ హెల్త్ చెక్-అప్ క్యాంప్




శ్రీకాళహస్తి, మార్చి 03,మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధి, ఏడు గంగమ్మ గుడి పక్కన ఉన్న ప్రధానమంత్రి జన్ ఔషధ కేంద్రంలో నేడు ఉచిత మెడికల్ హెల్త్ చెక్–అప్ క్యాంప్ నిర్వహించబడనుంది.8వ జన్ ఔషధీ దివాస్–2026 కార్యక్రమాలలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ కే. వెంకట భాస్కర్ (ఎంబిబిఎస్, ఎండి), జనరల్ సర్జన్ మరియు సీనియర్ మెడికల్ ఆఫీసర్, బిడబ్ల్యూడబ్ల్యూఎఫ్, శ్రీకాళహస్తి, మరియుహరికృష్ణ, స్టేట్ కోఆర్డినేటర్, ప్రధానమంత్రి జన్ ఔషధ కేంద్రం,ఆంధ్ర ప్రదేశ్ పర్యవేక్షించనున్నారు.శిబిరంలో రక్తపరీక్ష, బీపీ చెకప్, బరువు పరీక్షతో పాటు డాక్టర్ సూచనలు, వైద్య సలహాలు పూర్తిగా ఉచితంగాఅందించబడతాయి .కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా, పట్టణ స్థాయి అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగాహాజరవుతారు.ఈ శిబిరానికి ప్రజలంతా తప్పనిసరిగా హాజరై ఆరోగ్య పరీక్షల ప్రయోజనం పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## రంజాన్ ఇఫ్తార్ విందు ఇచ్చిన పులి సత్యనారాయణరెడ్డి.



పీలేరు మార్చి 4 మనం న్యూస్:పీలేరు నియోజకవర్గం గండబోయనపల్లి మజీద్ లో బుధవారం గ్రామానికి చెందిన ముస్లిం సోదరులకు గండబోయనపల్లికి ధరణి హోటల్ యజమాని పులి సత్యనారాయణ రెడ్డి ఆత్మీయ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం అంతా ఉపవాసం ఉండడంతో రంజాన్ ఇఫ్తార్ విందు ఇచ్చి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి వాల్మీకిపురం మాజీ ఏఎంసీ చైర్మన్ కంభం నిరంజన్ రెడ్డి హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నెల అంతా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు విందు ఇవ్వాలని సంకల్పంతో ఈ రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగిందని అన్నారు. మతాలువేరైనా మనమందరము భారతీయులమని ఆ భావనతోనే సోదరులైన ముస్లిం సోదరులకు విందు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డి పెదబాబు శ్రీకాంత్ రెడ్డి దొరబాబు రెడ్డి వేణుగోపాల్ రెడ్డి ముస్లిం యూత్ పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే బాబు లక్ష్యం

- ఎంపీపీ సులోచన గుర్రప్ప



రామకుప్పం( మార్చ్4) మనంన్యూస్ :రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని రామకుప్పం ఎంపీపీ సులోచన గురప్ప పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉన్సీగాని పల్లి గ్రామంలో ఇంటింటా కె ఎస్ ఎస్ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ గతంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు దీంతో కూటమి ప్రభుత్వం వినూత్నంగా కె ఎస్ ఎస్ సర్వేను అమలు చేసినట్లు చెప్పారు ఈ సర్వే ద్వారా ఇంటింటా తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ఆరా తీయడం జరుగుతుంది. దీంతో అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే సకాలంలో లబ్ధిదారులకు న్యాయం చేయకు వచ్చే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు, ఈ సర్వే కార్యక్రమం లబ్ధిదారులకు వరంలా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ప్రెసిడెంట్ మహేష్, స్కూల్ కమిటీ చైర్మన్ షణ్ముగం, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం లో వైభవంగా నాగదేవత జాతర.



రామకుప్పం,(మార్చి 4,) మనం న్యూస్ : బంధార్లపల్లి లక్ష్మీపురం గ్రామంలో అత్యంత ఘనంగా జరుగుతున్న నాగమ్మ దేవత జాతర మహోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు భక్తాదులు పాల్గొని అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు టిడిపి నేతలు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ తమ తమ గ్రామాల్లో మరియు తమ ప్రాంతాల్లో అమ్మవారిని వివిధ రూపాలతో వివిధ పేర్లతో పూజిస్తూ పెద్ద ఎత్తున జాతరలు పండగలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని వీటికి నిదర్శనమే సుదూర ప్రాంతంలో ఉన్న లక్ష్మీపురం గ్రామంలో తెలుగు మహిళా నాయకురాలు తులసమ్మ ఆధ్వర్యంలో జాతర విజయవంతంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రకళ అలివేలు శ్రీనివాసులు,రామకుప్పం మండల 3 క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, రెస్కో డైరెక్టర్ సతీష్, మాజీ సర్పంచ్ పెరుమాళ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు హరీష్, జనసేన భాస్కర్, ముఖ్య నేతలు చంద్రశేఖర్ రెడ్డి, మహిళా నేతలు తులసమ్మ,రాణమ్మ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని ఆలయ హుండీ లెక్కింపు



శ్రీకాళహస్తి,మార్చి04,మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల హుండీలను బుధవారం ఉదయం 7.00 గంటలకు రూ.500/– రాహు కేతు మండపం వెనక ఉన్న పాత మండపం (మందు కొట్టు మండపం) నందు ఆలయ కార్యనిర్వహణాధికారి టి .బాపిరెడ్డి మరియు తిరుపతి జిల్లా దేవాదాయ ఇన్స్పెక్టర్ ఫణింద్ర వార్ల ఆధ్వర్యంలో హుండీ లెక్కించబడమైనది.హుండీ ఆదాయ వివరములు 68.200 గ్రాములు బంగారం,వెండి 624 కేజీల 100 గ్రాములు, ఇండియన్ కరెన్సీ రూపాయలు 2,50,22,246/–, ఇతర దేశాల కరెన్సీ 147 నోట్లు గా తెలియజేయడమైనది.సదరు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు గుర్రప్ప శెట్టి, డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ, రీ సర్వే అంశాలపై మరింత దృష్టి సారించాలి




- భూ సంబంధిత అంశాలు త్వరిత గతిన నాణ్యతగా తప్పులు లేకుండా పరిష్కరించాలి
- రెవెన్యూ సదస్సులు, పీజీ ఆర్ ఎస్ తదితర అర్జీల భూ సంబంధిత అంశాలను ప్రాధాన్యతగా నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి
- రెవిన్యూ అధికారులు బాధ్యతగా పనిచేయాలి
- వివిధ భూ సమస్యలకు సంబంధించిన కోర్టులు కేసులకు సంబంధించిన ఫైల్స్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలి
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

రీ సర్వే రెవెన్యూ భూ సంబంధిత అంశాలు ప్రజలతో ముడిపడి ఉంటాయని, వాటిని సకాలంలో పరిష్కరిస్తే చాలా వివాదాలు ఉండవని, పీజీ ఆర్ ఎస్ తదితర గ్రీవెన్స్ ల ద్వారా, రెవెన్యూ సదస్సుల్లో అందిన పలు భూ సంబంధిత మ్యూటేషన్, సర్వే, పాస్ పుస్తకం, సర్వే నంబర్ సబ్ డివిజన్ తదితర అంశాలపై వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యత గా చేపట్టి సకాలంలో బియాండ్ ఎస్ఎల్ఎ కి వెళ్లకుండా పరిష్కరించాలని, సదరు అంశాన్ని ఉన్నత స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, మరింత బాధ్యతగా అధికారులు పని చేయాలనీ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పి జి ఆర్ ఎస్, రీ సర్వే,సంబంధిత రెవెన్యూ అంశాలపై

జిల్లాలోని అందరు ఆర్డీవో లు, తహశీల్దార్లు, సర్వేర్లతోరెవెన్యూ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఏ రాజేంద్రన్, డిఆర్ఓ మోహన్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడిల్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరెవెన్యూ అంశాల్లో ప్రభుత్వ ఆదేశాల అమలు, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం, ప్రజా సేవల మెరుగుదల వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లను తక్షణమే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూ రికార్డుల నమోదు ప్రక్రియను గడువులోగా ముగించాలని స్పష్టం చేశారు. సర్వీస్ లెవల్ అగ్రిమెంట్ (SLA) గడువులు దాటకుండా ప్రతి దరఖాస్తును సమయపాలనతో పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ సేవలపై ప్రజల సానుకూల భావన (Perception) 80 శాతం పైగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

### రెవెన్యూ సదస్సులను నిర్వహించడం అనేది

రెవెన్యూ సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించే సదుద్దేశ్యంతో చేపట్టడం జరిగిందని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యతగా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ హక్కు పత్రం, మ్యూటేషన్, 22ఎ నిషేధిత భూములు, సర్వే నంబర్ సబ్ డివిజన్, తదితర భూ సంబంధిత పెండింగ్ అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టు కేసుల్లో సకాలంలో స్పందించి నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని సూచించారు.PGRS ఇప్పటినుంచే కాదు, గత సంవత్సరం నుంచే జరుగుతోంది. పి జి ఆర్ ఎస్ లో వచ్చిన వినతులు ఎక్కువ మేరా భూ సమస్యలపై ఉన్నదని తెలిపారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్లో వచ్చిన వినతులను సంబంధిత ఎమ్మార్వోలు ఎండర్స్మెంట్ చేసి కింద విఆర్ఓకి అందజేస్తారు సమస్య పరిష్కరించారా లేదా తిరస్కరణకు గురైన కారణాలు తెలుపుతూ నివేదికలు ఉండాలని ఆదేశించారు. సంబంధిత ఎమ్మార్వోలుVROలతో సమీక్ష సమావేశాలు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి.వెబ్‌ల్యాండ్స్‌లో ఉన్న సర్వే నంబర్లు మరియు ఇతర రికార్డులు సరిపోతున్నాయా చూడాలి. గ్రామాల వారీగా వివరాలు పరిశీలించాలి. పి జి ఆర్ ఎస్ వచ్చిన వినతులపై సోషల్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ఆర్ఓఆర్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు, పలమనేరు డివిజన్లో 29, చిత్తూరు డివిజన్లో 174, నగిరి డివిజన్లో 53, కుప్పం డివిజన్లో 20, మొత్తం జిల్లాలో 276 ఆర్ ఓ ఆర్ కేసులు ఉన్నాయని తెలిపారు,వివిధ భూ సమస్యలకు సంబంధించిన కోర్టులు కేసులకు సంబంధించిన ఫైల్స్ లోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలి ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించాలని తెలిపారు . విలేజ్ సర్వేర్ లాగిన్ చాలా ఇంపార్టెంట్ తెలిపారు కోర్టులకు సంబంధించిన ప్రతి కేసు ఫైళ్లను సంబంధిత హెచ్ డి లు క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉన్నదని తెలిపారు. ఈ క్రింది సబ్జెక్టుల నురెవెన్యూ క్లినిక్,మ్యుటేషన్లు

PPB కరెక్షన్ మాడ్యూల్ – లావాదేవీల కోసం మ్యుటేషన్,జీరో ఖాతాలు,పునరుజ్జీవనకుల సుమో–మోటో

న్యాయ/క్వార్టర్ల కోసం గుర్తించబడిన భూముల స్థితి , NDPS సురక్షిత నిల్వAMS పెండింగ్

PGRSవాచ్‌డాగ్, ORCMSలో ROR కేసుల తొలగింపు మరియు నవీకరణ,22A కేసులు

కోర్టు కేసులు (OLCMS) సమీక్షించారు

ఈ కార్యక్రమంలో చిత్తూరు, కుప్పం, నగిరి ఆర్డీవోలు శ్రీనివాసులు, విజయలక్ష్మి, అనుపమ, సర్వేర్ డిడి జయరాజు, వివిధ మండలాల ఎమ్మార్వోలు, డిప్యూటీ తాసిల్దార్లు, సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- అపరిష్కృత సమస్యల పరిష్కారం వేగవంతం చేయండి
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏపీ ఎన్జీజివో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ విజ్ఞప్తి



అమరావతి, మార్చి 04 :గత ప్రభుత్వం హయాంలో అపరిష్కృతంగా ఉన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం వేగవంతమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఏపీ ఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఎన్నికైన అంజి జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. వేతన సవరణ కమిటీ చైర్మన్ నియామకం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు నియామకం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.బుధవారం రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసిన తరువాత మీడియాతో మాట్లాడుతూ పెండింగ్ డిఏలు, మధ్యంతర భృతి, పి ఆర్ సి కమిటీ నియామకం,

ఉద్యోగుల హెల్త్ కార్డుల సమస్యలపై ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్ సిబ్బంది క్రమబద్ధీకరణ, ప్రభుత్వంలోని వివిధ శాఖలలో ఖాళీలు భర్తీ వంటి కీలకమైన అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం స్పందన కోసం రాష్ట్రంలోని ఉద్యోగులందరూ ఎదురుచూస్తున్నారన్నారని ముఖ్యమంత్రి వివరించానన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ, పరిష్కారం కావలసిన అంశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.సీపీఎస్ ఉద్యోగులకు పెన్షనర్లకు డిఏ బకాయిలు మంజూరు చేయడం అట్లా ధన్యవాదాలు తెలిపారు.ఆర్థికపరమైన అంశాలతో పాటు ఆర్థికేతర అంశాలలో కూడా ప్రభుత్వం దశలవారీగా ఉద్యోగులకు న్యాయం చేస్తుందని ఆశాభావంతో ఉద్యోగులు ఉన్నారన్నారు. ప్రధానంగా గత ప్రభుత్వ హయాంలో కనీసం నిర్ణీత వ్యవధిలో జీతాలు కూడా పొందలేకపోయిన ఉద్యోగులందరూ ప్రస్తుత ప్రభుత్వంలో ఖచ్చితమైన సమయానికి జీతాలు పొందగలుగుతున్నారన్నారు. పెన్షనర్లకు క్వాంటం పెన్షన్ అన్యాయాన్ని సరిదిద్దాలని ముఖ్యమంత్రిని కోరానన్నారు. తమ సమస్యలను ముఖ్యమంత్రి సావధానంగా వినడంతో పాటు ఉద్యోగుల ప్రయోజనాలపై ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని, గత ప్రభుత్వం ద్వారా ఉద్యోగులకు ఎదురైన అన్ని ఇబ్బందులను ఒక్కొక్కటి పరిష్కారం చేసుకుంటూ వెళ్తున్నామని, బకాయిలను కూడా క్రమబద్ధంగా చెల్లిస్తున్నామని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు గారిని కలిసిన ఏపీఎన్ జీజీఎస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి వి రమణ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వర్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ రవికుమార్,ఎండి.జాని పాషా,ఎం కిరణ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శులు యస్.బి.వి.రాం ప్రసాద్,యల్.రజనీష్ బాబు,వివిధ జిల్లాల అధ్యక్షులు జి.రామ్మోహన్,జివి ఆర్ యస్ కిషోర్,బి శ్రీనివాసులు,ఆకునూరి శ్రీనివాసరావు, బి వెంకటేశ్వర్లు,యన్ టి ఆర్ జిల్లా సహ అధ్యక్షులు వి వి ప్రసాద్,ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ జోనల్ అధ్యక్షులు ఎం రాజుబాబు,ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు బి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# గుజ్జుపై బాంబు

- గుజ్జు పరిశ్రమకు గడ్డుకాలం
- యుద్ధం కారణంగా కుదేలైన గల్ఫ్ మార్కెట్
- హోర్ముజ్ జలసంధి బంద్ తో నిలిచిపోయిన రవాణా
- పేరుకుపోయిన మామిడి గుజ్జు నిల్వలు
- ఆందోళనలో ఫ్యాక్టరీ యజమానులు
- సీజన్ లో అమ్మకాలపై అయోమయంలో రైతులు



మూలిగే నక్కపై తాటిపండు పడినట్టు తయారైంది మామిడి రైతుల పరిస్థితి. గత ఏడాది కాయలకు గిట్టుబాటు ధర లేక నష్టాలపాలైతే.. ఈ సీజన్ కూడా దెబ్బకొట్టేలా ఉండడంతో దిక్కుతోచని దుస్థితి దాపురించింది. ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందన్నట్టు.. గల్ఫ్ యుద్ధం కాస్తా గుజ్జు పరిశ్రమను అయోమయంలో పడేసింది. ఇప్పటికే లక్షల టన్నుల పల్ప్ నిల్వ ఉండడం ఫ్యాక్టరీల యజమానులను ఆందోళనలోకి నెట్టేస్తోంది. ఈ తరుణంల్పో ఎగుమతులు నిలిచిపోవడం.. ఎప్పుడు పునఃప్రారంభమవుతాయో తెలియకపోవడం అయోమయానికి గురిచేస్తోంది.

చిత్తూరు జిల్లాలో మామిడి గుజ్జు పరిశ్రమలను యుద్ధ మేఘాలు కమ్మేశాయి. ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని మూసివేశారు. దీంతో గల్ఫ్ దేశాలకు సరుకు తరలింపులు ఆగిపోయాయి. కంటైనర్ షిప్ నిర్వాహకు లు రవాణాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఫ్యాక్టరీలకు మెయిల్స్ పంపినట్లు తెలుస్తోంది. ఎప్పుడు రవాణా పునఃప్రారంభమవుతుందో స్పష్ట త లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. దీంతో మామిడి గుజ్జు పరిశ్రమల నిర్వాహకులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు.

### గల్ఫ్ దేశాలే ఆధారం

జిల్లాలో తయారయ్యే మామిడి గుజ్జులో ఎక్కువ శాతం గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతుంది. దుబాయ్, సౌదీ అరేబియా, ఉమెన్ న్, కతార్ వంటి దేశాలే ప్రధాన కొనుగోలుదారులు. ఏటా ఆగస్ట్ నుంచి గుజ్జు ఎగుమతులు నత్తనడకన నడిచినా... ఫిబ్రవరి నుంచి జూ□న్ వరకు జోరందుకుంటాయి. అయితే తరచూ గల్ఫ్ దేశాల్లో తలెత్తే ఉద్రిక్తతలు మామిడి గుజ్జు పరిశ్రమలను కుదిపేస్తున్నాయి. ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయి. 2024లో ఇదే పరిస్థితి ఎదురైతే..పరిశ్రమ యజమానులు పలు బ్యాంకులకు అప్పులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. అయితే ప్రస్తుతం కూడా యుద్ధ ప్రభావంతో ఆర్డర్లు నిలిచిపోయాయి. హార్బర్లు సక్రమంగా పనిచేస్తాయో లేదో తెలియని దుస్థితి ఏర్పడింది. గుజ్జు అధికంగా కొనుగోలు చేసే దేశాలపై బాంబుల వర్షం కురవడంతో పరిశ్రమ నిర్వాహకులు తలలు పట్టుకుంటున్నారు. కొంత మంది ఫ్యాక్టరీ నిర్వాహకులు ముందస్తుగానే అప్రమత్తమై గుజ్జు అమ్మకాలు పూర్తి చేసుకోవడం గమనార్హం.

### రూ.36 వస్తేనే గిట్టుబాటు

గత ఏడాది నవంబర్ లో గుజ్జు కేజీ ధర రూ.30 పలికింది. ప్రస్తుతం రూ.31 వద్దే నిలిచిపోయింది. అయితే పెరిగిన ఉత్పత్తి వ్యయాలు, కార్మిక, రవాణా ఖర్చులను దృష్టిలో ఉంచుకుంటే కేజీకి కనీసం రూ.36 వస్తేనే గిట్టుబాటు అవుతుందని ఫ్యాక్టరీ నిర్వాహకులు చెబుతున్నారు. ధరలు పెరగకపోవడంతో నష్టాలు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు.




## మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం సవరణ

- విరసెత్ భారత్ రోజ్ గార్ ఆజీవిర మిషన్గా మార్పు

చంద్రగిరి, మార్చి 4 మనం న్యూస్ :మహాత్మాగాంధీ జాతీయ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథరం (ఎంజిఎస్ఆర్ఈజిఎస్) 2005 చట్టంను భారత పార్లమెంట్ సవరణ గావించి పేరు మార్పు చేసినట్లు ఏపిఓ భార్గవి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహనా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 కార్యక్రమంలో భాగంగా ఉపాధిహామీ సథరాన్ని నిరసిత్ భారత్ రోజ్గర్ అజీవిక మిషన్(విబిజి రామ్ జి)2025గా పేరు మార్పు చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు కూలీలకు 100 రోజుల పనిదినాలు కల్పించే స్థితి నుండి 125 రోజుల పనిదినాలు కల్పించే విధంగా వీలు కల్పించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పంచాయతీలలో 6 వారాల పాటు గ్రామ సభలు నిర్వహించి రూలీలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కూలీలకు సమయానికి వేతన చెల్లింపు, గ్రామస్థాయి ప్రణాళిక తయారు, శాఖల సమన్వయం, పారదర్శకత, వ్యవసాయం, కూలీల సమన్వయం, పరిపాలనా వ్యయ పరిమితి పెంపు వంటి అంకాలపై అవగాహన కల్పించారు. ఈ క్రమంలో నూతన చట్టంపై అవగాహన కల్పిస్తూ పోస్టర్లను, కరపత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏట శేఖర్, ఎస్ఏ కౌముది, సిఏ ధరత్చంద్. హౌసింగ్ ఏఈ ఇన్చార్జ్ దినేష్, వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పూర్వ వైభవం కోసం కృషి చేద్దాం...!

- కన్వీనర్ దేశిరెడ్డి రఘు నాథ్
- కష్ట పడిన ప్రతి ఒక్కరికి టిడిపి సముచిస్థానం ఇస్తుంది...!ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు
- మై టిడిపి యాప్ డౌన్లోడ్ యుద్ధ ప్రాతిపదికన జరగాలి ...! -రజక కార్పొరేషన్ డైరెక్టర్ మధు



చిన్నగొట్టిగల్లు (ఎర్రావారిపాలెం) మార్చి 4 మనం న్యూస్:తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ ఎర్రవారిపాలెం మండల అధ్యక్షుడు దేశి రెడ్డి రఘునాథ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు టిడిపి శ్రేణులు మై టిడిపి యాప్ లీడర్ టూ క్యాడర్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ సముచిత స్థానం ఇచ్చి గౌరవిస్తుందన్నారు. ప్రతి కార్యకర్త తాము చేస్తున్న సేవలు కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ గుర్తిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీ కేడర్ను బలోపేతం చేయాలని ఆయన టిడిపి శ్రేణులను కోరారు. రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ల సంయుక్త ఆధ్వర్యంలో సాంకేతిక టెక్నాలజీ పట్టణాల నుంచి మారుమూల గ్రామీణ స్థాయి వరకు కూడా విస్తరించిందని అన్నారు. సభ్యత్వం తో ప్రతి కార్యకర్తకు టిడిపి కొండంత ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు. మై టిడిపి యాప్ డౌన్లోడ్ తో ప్రతి కార్యకర్త పార్టీ కోసం చేసిన విశిష్ట సేవలును అప్లోడ్ చేసుకోవచ్చని అన్నారు. అయితే మై టిడిపి యాప్ డౌన్లోడ్ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఆధారపడి ఉందని అన్నారు. అనంతరం లీడర్ టు క్యాడర్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం
- దైవదర్శనానికి వెళ్తూ మృత్యు ఒడిలోకి



చిత్తూరు జిల్లాలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. గంగవరం సిఐ రాంభూపాల్ తెలిపిన వివరాల మేరకు... బెంగళూరుకు చెందిన ఒకే కుటుంబంలోని ఐదుగురు బుధవారం తెల్లవారు జామున తిరుమలకు కారులో వస్తున్నారు. అతివేగంగా వెళ్తున్న వారి కారు చిత్తూరు జిల్లా గంగవరం మండలం వైఎస్ఆర్ జంక్షన్ సమీపంలో తొమ్మిది గంటల ప్రాంతంలో సిమెంట్ లారీని వెనుక భాగంలో బలంగా ఢీకొట్టింది. దీంతో, కారులోని మోహన్ దాస్ (71), నాగరాజురావు (61), కుసుమ (61), జయంతి (59), పూజ (33) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సిఐ రాంభూపాల్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం, కారును అతివేగంగా నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ఆయన తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.